నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
11 ఏప్రిల్ 2026

## దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం) :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 12, 13, 14 ఆది, సోమ మంగళవారం రోజులలో శ్రీ సనాతన భాగవత భక్త సమాజము వారిచే 395 వ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలను స్థానిక సత్యసాయి మందిరంలో ఏర్పాటు చేసినట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆదివారం సీతారామస్వామి కళ్యాణం, రెండవ రోజు సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, మూడవరోజు మంగళవారం హనుమత్ సువర్చల కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు ప్రతిరోజు ఉదయం కార్యక్రమాలలో భాగంగా కళ్యాణ మహోత్సవాలు మరియు దేవతామూర్తుల దివ్య దర్శనం ప్రతి ఒక్కరికి కల్పించబడుతుందని అనంతరం మధ్యాహ్నం 1గం కి భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం ప్రవచనాలు సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం మహా మంగళహారతి భక్తులందరికీ ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేయబడతాయని కావున భక్తులందరూ మూడు రోజులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందాలని కోరారు

## కరీంనగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

### విద్యారణ్యపురిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

### సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం )**
కరీంనగర్ నగర అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 3వ డివిజన్‌లోని విద్యారణ్యపురిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శుక్రవారం భూమిపూజ చేశారు. సుమారు 8.70 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాదవేణి లావణ్య మునీందర్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. పనుల ప్రారంభం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మేయర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర సమగ్ర అభివృద్ధే తమ పాలకవర్గ లక్ష్యమని తెలిపారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలకు ప్రాధాన్యం ఇస్తూ నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కాలనీల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.నగర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాజ రమ శివరాం, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనపై ప్రత్యేక వర్క్ షాప్:

### వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం):** నిర్మల్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం నిర్మల్ జిల్లా ఐడీఓసీ భవనంలోని మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్‌లో చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (ఇూా)పై ఒక రోజు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఓూా) ప్రతినిధులతో పాటు కార్మిక, విద్యా, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు మరియు వివిధ భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్ ప్రధానంగా నిర్మల్ జిల్లాలోని వ్యవసాయ సరఫరా గొలుసులో, ముఖ్యంగా పత్తి సాగు వంటి రంగాలలో బాల కార్మిక వ్యవస్థను ఎలా నిర్మూలించాలనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. బాల కార్మికులను గుర్తించడం, వారికి తగిన రక్షణ కల్పించడంతో పాటు పునరావాస చర్యలు చేపట్టడంపై అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారానే బాలల హక్కులను కాపాడగలమని, చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. సమావేశంలో భాగంగా ప్రజెంటేషన్లు గ్రూపు చర్చల ద్వారా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను అధికారులు వివరించారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్యను అందించడం బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రాయోగిక పరిష్కారాలపై దృష్టి పెట్టారు. జిల్లా పరిపాలన యంత్రాంగం అంతర్జాతీయ సంస్థల సహకారంతో నిర్మల్‌ను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు సహాయ కార్మిక కమిషనర్ ఈ. ముత్యం రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# విద్యార్థులు సబ్జెక్టుపై అవగాహన కలిగి ఉండాలి

### ప్రొఫెసర్ ఎస్ ఇంద్ర కాంత్




**మిర్యాలగూడ ఏప్రిల్ 10(నినాదం):** విద్యార్థులు స్టాటిస్టిక్స్ సబ్జెక్టును నేర్చుకోవడం ద్వారా మార్కులతో పాటు మన నిత్యజీవితంలో కూడా ఈ సబ్జెక్టు ఉపయోగపడుతుందని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్విజిటింగ్ ప్రొఫెసర్ ఎస్. ఇంద్రకాంత్ అన్నారు. శుక్రవారంకేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ ముగిసింది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్, రిసోర్స్ పర్సన్ చిట్టెడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫ్రీక్వెన్సి క్రిమిలేటివ్ ఫ్రీక్వెన్సీ అనే రెండు స్టాటిస్టిక్స్ టాపిక్స్ పైన అధ్యాపకులకు విస్తృత ఉపన్యాసాన్ని కొనసాగించారు. స్టాటిస్టిక్స్ అనేది స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సబ్జెక్టును నేర్చుకోవాలని కృష్ణారెడ్డి అన్నారు. ముగింపులో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ అధ్యాపకులనుద్దేశించి ప్రసంగిస్తూ వారికి టైం సిరీస్ ఎనాలసిస్ అనే టాపిక్ పైన క్లాస్ నిర్వహించడంతోపాటు మెటీరియల్ కూడా అందజేశారు. ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ పూర్వకాలంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కొద్ది మంది మాత్రమే చదువుకునే సబ్జెక్టుగా ఉండిందని కాలక్రమంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కేవలం మాథ్స్ స్టాటస్టిక్స్ విద్యార్థులు మాత్రమే కాకుండా సోషల్ స్టడీస్, లిటరేచర్ సైకాలజీ ఇలా అన్ని శాస్త్రాలలో స్టాటిస్టిక్స్ అనేది గొప్పగా అభివృద్ధి చెందిన సబ్జెక్ట్ అని చదువు రాని వ్యక్తులు కూడా తమ జీవితంలో రోజువారి వ్యవహారాలలో స్టాటిస్టిక్స్ ను ఉపయోగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ కేవఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ గుమ్మడి నరేష్ ఆధ్వర్యంలో వరుస క్వాంటిటీ టు టెక్నిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల పట్ల అధ్యాపకులకు ట్రైనింగ్ నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేకమైన శుభాకాంక్షలు, ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. రెండు రోజుల స్టాటిస్టిక్స్ వర్క్ షాప్ కు సంబంధించి లంచ్ స్పాన్సర్ చేసిన గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ ముత్యాల బాబురావు మాట్లాడుతూ కేవఎం కళాశాల తలపెట్టే అకాడమిక్ కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ప్రిన్సిపాల్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ కేవఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో కూడా కేవఎం నిర్వహించే కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తితో హాజరు కావలసిందిగా తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల నుంచి హాజరైన అధ్యాపకులకు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి రిసోర్స్ పర్సన్స్, నంద్యాల శేఖర్రెడ్డి, పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం పట్టణాభివృద్ధిని అడ్డుకోవద్దు

- బిజెపి నాయకులు ధర్నాలు చేయడం కాదు వాస్తవాలు తెలుసుకోవాలి
- క్రెడిట్ కొట్టేయడానికే బీజేపీ అబద్ధపు మాటలు.:
- ముఖ్యమంత్రి నిధులపై ఆరోపణలు హాస్యాస్పదం:
- అమృత్-2 గుర్తింపులో ఎమ్మెల్యే ప్రమేయం లేదు:
- కాంగ్రెస్ కౌన్సిలర్ల విమర్శ



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం):** నిర్మల్ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధుల విషయంలో బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ధర్నాలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు నిప్పులు చెరిగారు. మున్సిపల్ కార్యాలయం వేదికగా బీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమం కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనని, వారి రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న వృధా ప్రయత్నమని వారు మండిపడ్డారు.

**నిధుల మంజూరుపై స్పష్టత.. ఇది సీఎం రేవంత్ రెడ్డి చొరవ:**
విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు కత్తి నరేందర్, గోపు గోపి, ఎస్పి రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల బలోపేతం కోసం ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేశారని వివరించారు. "ఇది ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలకు నిధులు వచ్చినప్పుడు, నిర్మల్‌కు వచ్చిన నిధులు మాత్రం ఎమ్మెల్యే చొరవతోనే వచ్చాయని బీజేపీ నాయకులు చెప్పుకోవడం వారి అజ్ఞానానికి పరాకాష్ట" అని వారు ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అందిస్తున్న నిధులకు తామే వారసులమని చెప్పుకోవడం బీజేపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.


**అమృత్-2,. వాస్తవాలు ఇవే.. ఎమ్మెల్యే గొప్పలు ఒట్టివే!**
నిర్మల్ పట్టణాన్ని 'అమృత్-2' పథకంలో చేర్చడం వెనుక ఎమ్మెల్యే కృషి ఉందంటూ చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. లక్ష జనాభా దాటిన పట్టణాలను అమృత్-1లో, 90 వేల పైన జనాభా కలిగిన మున్సిపాలిటీలను అమృత్-2లో చేర్చడం అనేది ఒక సాంకేతిక ప్రక్రియ అని వారు స్పష్టం చేశారు. "ఇది జనాభా ప్రాతిపదికన జరిగిన గుర్తింపు తప్ప, ఏ ఒక్కరి వ్యక్తిగత కృషితో వచ్చింది కాదు. కేవలం క్రెడిట్ కొట్టేయడానికే బీజేపీ నాయకులు అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారు" అని మండిపడ్డారు.

**పాత టెండర్ల రద్దుకు గల నైతిక కారణాలు**
గత ప్రభుత్వ హయాంలో వార్డుల వారీగా ఉన్న క్షేత్రస్థాయి సమస్యలను, ప్రజల కనీస అవసరాలను ఏమాత్రం పట్టించుకోకుండా నిధుల కేటాయింపు జరిగిందని కౌన్సిలర్లు ఆరోపించారు. కేవలం తమకు అనుకూలమైన చోట్ల నిధులు పోగుపడేలా చేశారని, దీనివల్ల మారుమూల వార్డులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సమానమైన అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే కొత్త పాలకవర్గం పాత టెండర్లను రద్దు చేసిందన్నారు. ఇప్పుడు ప్రతి వార్డు అవసరాన్ని బట్టి, పారదర్శకమైన పద్ధతిలో నిధులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అన్యాయమైన కేటాయింపులను సరిదిద్దడం తప్పా? అని వారు బీజేపీని ప్రశ్నించారు.

**అభివృద్ధికి అడ్డుపడటం మానుకోండి :**
"నిర్మల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా లక్ష్యం. అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మేము ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుంటే, దానిని అడ్డుకోవడానికి బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు" అని కౌన్సిలర్లు మండిపడ్డారు. బీజేపీ నాయకులకు పట్టణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ధర్నాలు చేయడం మాని, నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని హితవు పలికారు. ప్రజలందరూ గమనిస్తున్నారని, అబద్ధాలతో కాలం గడిపే నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ లక్కాకుల హరీష్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు అడప పోశెట్టి, ఆకుల రామకృష్ణ, చైతన్య, చారి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి వైఖరిని స్పష్టం చేశారు.

# గురుకులంలో విద్యా ప్రమాణాల పరిశీలన

### రికార్డులను తనిఖీ చేసిన విద్యాధికారి



**కాగజ్ నగర్ ఏప్రిల్ 10(నినాదం )**
కాగజ్ నగర్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన తీరును, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు పాఠశాలకు సంబంధించిన వివిధ అడ్మినిస్ట్రేటివ్ రికార్డులను హాజరు పట్టికలను ఎంఈఓ తనిఖీ చేశారు పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రిన్సిపల్‌కు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యార్థుల స్టడీ అవర్‌ను ఆయన సందర్శించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదవాలని వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్ పాఠశాల ప్రిన్సిపల్ రమ్యకృష్ణ, సి.ఆర్.పి తుకారాం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## యోగాతోనే శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం

### జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10(నినాదం):** యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. శుక్రవారం "యోగ ఫర్ వన్ ఎర్త్ -- వన్ హెల్త్" నినాదంతో జిల్లా సముదాయ కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా సమగ్ర పరిష్కారమని తెలిపారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరిస్తే శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతత పెరగడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అవసరమని సూచించారు. యోగా సాధన వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక స్థిరత్వం పెరుగుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాలలో పాఠాలు ప్రారంభానికి ముందు యోగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు, రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, డీఆర్‌డీఓ దత్తారావు, వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో పోలీసుల అవగాహన సదస్సు



**చెన్నూర్ ఏప్రిల్ 10 (నినాదం) :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడానికి డ్రోన్ సహాయంతో పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఎసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చే కార్యాచణలో భాగంగా యువత కు డ్రగ్స్ నివారణ పై ఎప్పటికప్పుడు పలు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు యువత గుట్కా, జూదం, నాటుసారా, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సుంచించారు డ్రగ్స్ కి బానిసలుగా మారి తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ బన్సీలాల్ ఎస్సైలు సుబ్బారావు శాం పటేల్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
11 ఏప్రిల్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# అడ్వాలపల్లికి పాఠశాల కావాలి

## అధికారులను కలిసిన అజ్మీరా బాలాజీ నాయక్



**మల్హర్, ఏప్రిల్ 10 (నినాదం):** అడ్వాలపల్లి గ్రామపంచాయతీలో విద్యా సదుపాయాల కొరతపై బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్, గట్టిగా స్పందించారు. గ్రామంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వెంటనే పునఃప్రారంభించడంతో పాటు, ప్రభుత్వం ప్రారంభించబోయే ప్రీ-ప్రైమరీ స్కూల్‌ను అడ్వాలపల్లిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు భూపాలపల్లిలోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ రాజగోపాల్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి ఫూలే..



**పాలేరు ఏప్రిల్ 10( నినాదం):** స్వతంత్ర భారతాన గాంధీజీ 'మహాత్మ' అయితే, స్వతంత్ర భార తానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే 'మహాత్ముడి'గా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతి రావ్ గోవింద్ రావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఏడాది వయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలేసు చూసి ఒక ఉపాధ్యాయుడు జ్యోతి రావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాదమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావు లకు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్ వాషింగ్టన్ జీవితవ దీక్షలు ప్రభావితం చేయకంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అల టయ్యాయి. సమాజంలో సగభాగ మైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు విద్యావంతులు కావాలని ముందు తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఆనాటి సమాజంలో జరిగే బాల్యవివా హాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైత న్యం తీసుకువచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా 'బాలహత్య ప్రతి బంధక్ గృహ' కేంద్రాన్ని స్థాపించి, వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. సమసమాజ స్థాపనకై శ్రమించిన జ్యోతిబా పూలే 1890 నవంబర్ 28న కన్నుమూశాడు.

# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ



**పాలేరు ఏప్రిల్ 10( నినాదం):** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించారు. మండలం లోని కోనాయిగూడెం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లి, గువ్వలగూడెం,నాచేపల్లి, కట్టుకాచారం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందరావు,జెర్రిపోతుల అంజిని,బచ్చలకూరి నాగరాజు,పెంటమళ్ల పుల్లమ్మ,తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్,వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, వుల్లోజి ప్రభుదాసు, మందడి నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు



**పాలేరు ఏప్రిల్ 10( నినాదం):** ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యాచరణ ను రూపొందించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కు జిల్లా వ్యాప్తంగా,విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వేసవి లో తాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్యాస్వి,నియోగదారుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. గ్యాస్ బ్లాక్ దందా ను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్, కోశాధికారి కనకపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

**నిర్లక్ష్యంగా వహిస్తున్న ఎంఈఓ అనితాదేవి**

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**




**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 10(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్లవుకల్,ప్రాథమిక పాఠశాల,గిరిపురం ప్రాథమిక పాఠశాల,సీతారాంపురం ప్రాథమిక పాఠశాల (బంగ్లా కేంద్రం), గల పాఠశాలలలో ఉపాధ్యాయులు ఫేషియల్ రీడింగ్( ఎఫ్ ఆర్ ఎస్ ) వేసుకున్న తర్వాత,పాఠశాల నుండి బయటికి వెళ్లి వివిధ పనులు చేసుకుంటున్నారని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి మధుసూదన్ ఆరోపించారు. అసలు మరిపెడ మండలంలో వివిధ పాఠశాలల్లో వేల మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇలాంటి నిరుపేద పేద విద్యార్థులకు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తోడుగా ఉండి విద్యను నేర్పించాల్సిపోయి, ఇలా ఒక ఉపాధ్యాయుడేమో,నేను యూనియన్ నాయకుని అని చెప్పుకుంటూ మరికొందరు,ఎఫ్ ఆర్ ఎస్ వేసుకొని ఉపాధ్యాయులు బిల్లుల పేర్లతో ఎస్ టి ఓ ఆఫీస్ అంటూ,ఎమ్మార్వో ఆఫీసులలో, ఎంపీడీవో కేంద్రాలలో పైరవులు చేసుకుంటూ తిరగడం, మోటివేషనల్ స్పీకర్ నంటూ చాలా రోజుల తరబడి పాఠశాలకు రాకుండా ఉండడం,కొందరు మద్యం సేవించి మరీ పాఠశాలకు వెళ్లడం ఆశ్చర్యాని కలిగించిందని మధు అన్నారు. ఇలా చేస్తున్నారు ఏంటి అని అడిగినప్పుడు, వారి నుండి వచ్చిన సమాధానం మేము లీవ్ పెట్టానని భూకాయిస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యలకే వివిధ గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు, అక్కడ ఉన్న ప్రజలు స్వయంగా కలిసి మా గ్రామంలో పాఠశాలలో పిల్లలు ఉన్నదే తక్కువ, ఉన్న పిల్లలకు కూడా సరైన విద్యాబోధన లేదని వాపోయారని తెలియజేశారు. ఇలాంటి ఉపాధ్యాయులను, మరిపెడ ఎంఈఓ ఎందుకు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్నేహ స్పందించి,మరిపెడ మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో తనిఖీలు చేయాలని,సమయపాలన పాటించని ఉపాధ్యాయులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ మండలంలో భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాలలూ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ఎంఈఓ అనితా దేవి పర్యవేక్షణ లోపం**

మరిపెడ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని సిపిఐ(ఎం ) మండల కార్యదర్శి తమ ఆవేదనని వ్యక్తం చేశారు. ఎంఈఓ అనితా దేవి పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేయాలంటనే భయపడే పరిస్థితిలో తల్లితండ్రులు ఉన్నారన్నారు. ఐదవ తరగతి చదివే విద్యార్థికి రెండో తరగతి చదివే పుస్తకం కూడా రాదనే విషయాన్ని గుర్తు చేస్తున్నానన్నారు. విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మొబైల్ ఫోన్‌లోనే కాలయాపన**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు విద్యను పక్కనపెట్టి కేవలం కాలయాపన కోసం మాత్రమే ఉద్యోగాలు నిర్వహిస్తున్నారనే విషయాన్ని కూడా సి పి ఐ (ఎం)గుర్తు చేశారు. పాఠశాలకు హాజరైన అప్పటి నుండి తమ వ్యక్తిగత పనులు,వినోదం కోసం మొబైల్ ఫోన్ ను వాడుతూ విద్యార్థులకు విద్యను నేర్పించడం మానేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు అంటే వచ్చామా పోయామా అంతే తప్ప విద్యను నేర్పించే పరిస్థితిలో ఉపాధ్యాయులు లేరన్నారు.. ఇప్పటికైనా ఎంఈఓ అనిత దేవి పట్టించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎం) నాయకులు కామ్రేడ్ బయ్య సురేష్,గంధసిరి మహేష్, ఎస్కే షరీఫ్,వడ్లకొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు అందజేత





**పాలేరు ఏప్రిల్ 10( నినాదం):** పాలేరు నియోజకవర్గ కుసుమంచిలో పొంగులేటి మాట్లాడుతూ విద్యకు, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఎక్కువ నిధులు వెచ్చిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి మండలానికి చెందిన 191 మందికి మొత్తం 58 లక్షల 58 వేలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యానికి, విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా ప్రతి పేదవానికి భరోసా కల్పించి ఆరోగ్య విషయంలో ఎవరికైనా అనారోగ్యం కలిగిన సందర్భంలో పూర్తిగా అండగా ఉండి ఎన్ని కోట్లు ఖర్చు అయినా వెనకడుగు వేయకుండా వెచ్చిస్తున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే రెండు రెట్లు అదనంగా పేదలకు భారం కాకుండా వైద్యానికి ఖర్చు చేస్తూ పేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని, ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి చేయూత అందిస్తూ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రావుల శేషగిరి ఆధ్వర్యంలో గడపగడపకు బిజెపి సంకల్పయాత్ర








**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన డాక్టర్ మల్లారెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో కైసర్ నగర్ నుండి ప్రారంభమైన "బిజెపి సంకల్ప యాత్ర" "గడప గడపకు బిజెపి" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం లక్ష్యంగా సాగుతోంది. గడప గడపకు బిజెపి ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిజెపి క్యాడర్‌ను ఉత్సాహపరచడం, కొత్త సభ్యులను చేర్చుకోవడం, కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించే కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రావుల శేషగిరి భారతీయ జనతా పార్టీనీ ప్రజలకు మరింత చేరువవుతూ, నియోజకవర్గంలో పార్టీ పట్టును పెంచుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, రాష్ట్ర ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్క శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జె.కె శేఖర్ యాదవ్, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ సుబ్బారావు, బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ నాయకులు మహిళా మోర్చా నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, యువ మోర్చా నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, గాజులరామారం డివిజన్ బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శివ శివాని విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యా నాయకత్వ సాధికారత



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లిలోని శివ శివాని విద్యా సంస్థ ఆధ్వర్యంలో "విద్యా నాయకత్వ సాధికారత" అనే అంశంపై ప్రత్యేక ఎడ్యుకేషన్ కాన్క్లేవ్ నిర్వహించబడుతుందని శివ శివాని విద్యాసంస్థల ఉపాధ్యక్షులు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సైలేష్ సంపతి ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11న శనివారం ఎస్ఎస్ఐఎం క్యాంపస్ లో ఈ కార్యక్రమం జరుగుతుందని శివ శివాని విద్యాసంస్థల నిర్వాహకులు తెలిపారు. ఉన్నత విద్య భవిష్యత్తును పునర్ నిర్వచించడానికి ఆవిష్కరణ, వ్యూహాత్మక దృష్టి పరస్పర సహకారం వంటి అంశాలపై ఈ సమావేశం దృష్టి సారించనుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, చైర్మన్ – తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ జీ. నరేష్ రెడ్డి, రిజిస్ట్రార్– ఉస్మానియా యూనివర్సిటీ హాజరవుతారని వివరించారు. ఈ కాన్క్లేవ్‌కు ప్రిన్సిపాళు ,, వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు ( హెచ్ ఓ డి )లు పాల్గొనాలని ఆహ్వానం అందిస్తున్నారు. విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు, ఉత్తమ పద్ధతులు, భవిష్యత్ అవకాశాలపై ప్రముఖ అకాడమిక్ నాయకులు తమ ఆలోచనలు పంచుకోనున్నారు. విద్యా రంగంలో మార్పులకు దారితీసే ఆలోచనలు, అనుభవాల పరస్పర మార్పిడి కోసం ఈ వేదిక ఒక మంచి అవకాశం కానుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ చైర్మన్ ఆర్తి సంపతి కోరారు. ఈ కాన్క్లేవ్‌లో పాల్గొనదలిచిన వారు ఎస్ ఎస్ ఐ ఎం (రా×వీ) వెబ్సైటును సంప్రదించాలని డాక్టర్ శైలేష్ సంపతి ప్రకటనలో వివరించారు.

# కొలను హనుమంత రెడ్డి చొరవతో రోడ్డు నిర్మాణానికి 60 లక్షల నిధులు మంజూరు

**అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలను రాజశేఖర్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించుటకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటున్నారు. నిజాంపేట కౌసల్య కాలనీ ప్రాంత ప్రజల రోడ్డు సమస్యలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూల స్పందనతో బాచుపల్లి ప్రాంతం నిజాంపేట కౌసల్య కాలనీలో హెచ్ఎల్జి హాస్పిటల్ నుండి సూర్యా గ్లోబల్ స్కూల్ వరకు రూ.60 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో కౌసల్య కాలనీ వాసులకు, విద్యార్థుల రాకపోకలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలగనుంది. అనంతరం కౌసల్య కాలనీ వాసులు, ఈ అభివృద్ధి పనులకు చొరవ చూపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతా రెడ్డి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

**గంగా చారిటబుల్ ట్రస్టు చలివేంద్రం ప్రారంభం**




**మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (నినాదం):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దారిన వెళ్లే బాటసారిల కొరకు వారి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం తో ప్రజల దాహాన్ని తీర్చేందుకు వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంఘ సేవ నాయకులు భాస్కర్ రెడ్డి అన్నారు. సైనిక్ పురి లోని బస్ స్టాప్ వద్ద శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే శుక్రవారం చలివేంద్రం ను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాస్కర్ రెడ్డి, ట్రస్టు చైర్మన్ బాలమల్లయ్య, ట్రస్ట్ అడ్వైజర్ చెర్ల అనిల్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రం, పేద ప్రజల ఆకలిని తీర్చడానికి అన్నదానం చేయడం, నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం, గోశాల నిర్వహణకు కూడా ప్రయత్నాలు చేయడం అభినందించదగిన విషయమని ట్రస్టు చైర్మన్ బాలమల్లయ్య చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, నాయకులు వరహరి, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అల్వాల్, ఏప్రిల్ 10 (నినాదం):** నచ్చ బొల్లారం ఇంజన్ లోనూతనంగా ఏర్పడ్డ తుర్కపల్లి డివిజన్ బ్లూ బర్డ్ కాలనీలో 18 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ప్రారంభం చేయడం జరిగింది. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో సహా కాలనీవాళ్లు బాల్ రెడ్డి హరేందర్ సింగ్, దేవరాజ్ పతి, ఏం కేసింగ్, జె ఎస్ యాదవ్, లక్ష్మీ నారాయణ, ఆనంద్, రమేష్ ,లక్ష్మి, భవాని ,ప్రసన్న, రేణుక ,స్వరూప ,శ్రీదేవి, స్వాతి, నీతు స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, డి స్వామి, మురళి కొండల్ రెడ్డి, వెంకటేష్ ,సురేందర్, సందీప్ రెడ్డి ,బబ్లు ,రాము తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
11 ఏప్రిల్
2026

# నిరుపేదల పాలిట సంజీవనిగా విస్సా హెల్త్..

డాక్టర్ నాలం శశికాంత్, డాక్టర్ స్వప్న దంపతుల సేవా ప్రస్థానం







**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం) :** వైద్య వృత్తిని కేవలం లాభార్జన కోసం కాకుండా, సమాజ సేవకు ఒక సాధనంగా మలుచుకుని వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్నారు విస్సా హెల్త్ అధినేతలు డాక్టర్ నాలం శశికాంత్ మరియు డాక్టర్ స్వప్న . ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వారు చేస్తున్న కృషి నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఒకవైపు అత్యున్నత స్థాయి శస్త్రచికిత్సలు నిర్వహిస్తూనే, మరోవైపు సమాజానికి తాము ఇవ్వాల్సింది చాలా ఉందనే తపనతో వారు ముందుకు సాగుతున్నారు. సాధారణంగా వైద్య సేవలంటే కేవలం ఆస్పత్రులకే పరిమితమని భావిస్తారు. కానీ, ఈ వైద్య దంపతులు ఆలోచన అందుకు భిన్నం. ప్రయాణ సమయాల్లో మహిళలు తమ పసిబిడ్డలకు పాలు పట్టేందుకు పడే ఇబ్బందులను గమనించి, నిర్మల్ బస్టాండ్‌లో మరియు కదిలి పుణ్యక్షేత్రంలో ప్రత్యేకంగా "అమ్మ ఒడి" గదులను ఏర్పాటు చేశారు. ఈ గదులు ఎంతోమంది తల్లులకు ఆత్మగౌరవాన్ని, సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అలాగే, కుంటాల మండలంలో అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు వారు ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్సు సౌకర్యం ఆ ప్రాంత ప్రజలకు గొప్ప వరంగా మారింది. వైద్యులుగా వారి ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు ఉన్నాయి. పద్మశ్రీ పురస్కార గ్రహీత కనకరాజు గారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి కళాకారుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. దిమ్మదుర్తికి చెందిన చిన్నయ్య అనే వ్యక్తికి ప్రమాదంలో కాలు విరిగితే, ఆర్థిక స్థోమత లేని స్థితిలో అతనికి ఉచితంగా శస్త్రచికిత్స చేసి అండగా నిలిచారు. అలాగే వాస్తపూర్ గ్రామానికి చెందిన సుగుణ అనే పేద యువతికి ప్రాణాపాయ స్థితిలో ఉచిత వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటివరకు 50కి పైగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సైతం వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. వైద్య సేవలతో పాటు ఆధ్యాత్మిక చింతనలోనూ విస్సా హెల్త్ ముందంజలో ఉంది. బాసర జ్ఞాన సరస్వతి ఆలయానికి ఒక లక్ష రూపాయలు, కడ్తాల్ అయ్యప్ప ఆలయానికి 50 వేలు, అడెల్లి ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయల విరాళం అందించడమే కాకుండా, గత మూడు సంవత్సరాలుగా నాగోబా ఆలయానికి, భైంసా పాలజ్ వినాయక ఉత్సవాలకు తమ వంతు సహకారాన్ని నిరంతరం అందిస్తూనే ఉన్నారు. వారి వృత్తి నైపుణ్యానికి ప్రభుత్వ మరియు సామాజిక గుర్తింపులు ఎన్నో లభించాయి. 2017లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ శశికాంత్ ఉత్తమ వైద్యునిగా పురస్కారం అందుకోగా, పిల్లల వైద్య విభాగంలో డాక్టర్ స్వ.ప్న గారు విశేష సేవలందిస్తూ ఉత్తమ వైద్యురాలిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అత్యధికంగా విజయవంతమైన శస్త్రచికిత్సలు చేసినందుకు గాను 2024లో బెస్ట్ హాస్పిటల్ అవార్డును విస్సా హెల్త్ సొంతం చేసుకుంది. నేడు విస్సా హెల్త్ ఆసుపత్రిలో కిడ్నీలో రాళ్లు, రోడ్డు ప్రమాదాల్లో జరిగే సంక్లిష్టమైన ఎముకల సర్జరీలు, మెదడు మరియు వెన్నెముకకు సంబంధించిన నరాల శస్త్రచికిత్సలు, పక్షవాతం వంటి క్లిష్ట పరిస్థితులకు అత్యాధునిక చికిత్స లభిస్తోంది. అంతేకాకుండా, క్యాన్సర్ బాధితులకు మరియు అప్పుడే పుట్టిన శిశువులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలుస్తున్నారు. రోగి చిరునవ్వే తమకు అసలైన అవార్డు అని నమ్మే డాక్టర్ శశికాంత్, డాక్టర్ స్వప్న దంపతుల సేవలు జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవి.

# ప్రజల కష్టా, నష్టాలకు ప్రతిబింబం జర్నలిజం : డా.శశికాంత్

సీనియర్ పాత్రికేయుడు వెంకంగారి భూమయ్యకు ఘన సన్మానం



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ఒక ఆత్మీయ కార్యక్రమం జరిగింది. పాత్రికేయ రంగంలో రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్ట్, ఌఖఔజీ (×జీఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకంగారి భూమయ్యను హాస్పిటల్ అధినేత డాక్టర్ శశికాంత్ ఘనంగా సన్మానిం చారు. సందర్భంగా డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలే నిదని కొనియాడారు. "ప్రజల కష్టాలను, సామాన్యుల సమస్యలను ప్రభుత్వాలకు చేరవేసే వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం కలం పట్టే గొప్ప వ్యక్తులు వారు," అని ఆయన పేర్కొన్నారు.

**చైతన్యపరుస్తున్న ఆర్టికల్స్:** ముఖ్యంగా వెంకంగారి భూమయ్య తన రెండు దశాబ్దాల అనుభవంతో రాస్తున్న కథనాలు జిల్లాలో మంచి గుర్తింపు పొందాయని డాక్టర్ శశికాంత్ అన్నారు. వివిధ పత్రికలో వస్తున్న ఆయన ఆర్టికల్స్ కేవలం సమాచారం అందించడమే కాకుండా, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. ఒక జర్నలిస్టుగా సామాజిక బాధ్యతను భూమయ్య సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. రెండు దశాబ్దాలుగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, నిబద్ధతతో వృత్తిని కొనసాగిస్తున్న భూమయ్యకి ఈ సందర్భంగా డాక్టర్ శశికాంత్ శాలువా కప్పి మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డి.ఎస్. మాధు, ఇతర సిబ్బంది పాల్గొని భూమయ్యకి అభినందనలు తెలియజేశారు.

# బయటికొస్తే ముక్కు మూసుకోవాల్సిందే..!

6వ డివిజన్ ప్రజలు మురుగుతో సహవాసం



**మంచిర్యాల, ఏప్రిల్ 10(నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీల్లో బయట నుంచి చూస్తే బహుళ అంతస్తులు, అందాల మేడలు, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కానీ లోపలికి వెళ్లి చూస్తే సమస్యలు సైతం అదే స్థాయిలో దర్శనమిస్తాయి. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ హిమ్మత్ నగర్ లో మురుగుకాలువల్లో చెత్త, చెదారం నిండి ఉండటంతో మురుగునీరు నిలిచిపోయింది. మురుగునీరు నిలిచిపోవడంతో అపరిశుభ్రంగా తయారవుతోంది. స్థానికులు తలుపులు తీస్తే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలకు నిలయంగా మారింది. దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని అనేక రకాల వ్యాదులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు పారేలా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రిడిటేషన్ దరఖాస్తులో సవరణకు అవకాశం ఇవ్వాలి

కలెక్టర్‌కు వినతి



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే సమయంలో జర్నలిస్టులు తమ పేర్లు, ఇతర వివరాలను నమోదు చేయడంలో లేదా పత్రాలను అప్‌లోడ్ చేయడంలో కొన్ని చిన్నపాటి పొరపాట్లు దొర్లుతున్నాయని, అయితే ఒకసారి దరఖాస్తును 'సబ్మిట్' చేసిన తర్వాత వాటిని సరిదిద్దుకోవడానికి పోర్టల్‌లో ఎటువంటి 'ఎడిట్' ఆప్షన్ లేకపోవడం జర్నలిస్టులకు ఇబ్బందిగా మారిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కేవలం చిన్నపాటి క్లరికల్ తప్పుల వల్ల అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని, దీనివల్ల వందలాది మంది జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు వివరించారు. ఈ విషయాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి, పోర్టల్‌లో దరఖాస్తులను ఎడిట్ లేదా రివ్యూ చేసుకునే సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తద్వారా అర్హులైన జర్నలిస్టుల ందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తవుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగే టష్ యూనిట్ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు



**మంచిర్యాల, ఏప్రిల్ 10 (నినాదం):** కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని సిహెచ్ పి లో జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కారం కానీయెడల ఏప్రిల్ నెలలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపునిస్తామని అన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సంస్థ పరిరక్షణ కోసం చేపట్టిన సేవ్ సింగరేణి జాతను కార్మికులు ఆదరించి 30వ తేదీన కొత్తగూడెంలో జరిగిన మహా ధర్నా కార్యక్రమానికి వేలాదిమందిగా సింగరేణి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేసిన కార్మికులందరికి ఏఐటీయూసీ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యంగా కార్మికుల పెండింగ్ సమస్యలైనా ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ చేసే పోరాటాలు, సాధించిన హక్కులకు ఆకర్షితులై సిహెచ్ పి మహిళా కార్మిక సోదరుమణులు, కార్మికులు ఏఐటీయూసీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీన్ దూరం... కథలతో పోషణ!

పోషణ పక్వాడలో అవగాహన కార్యక్రమం..



**మెట్‌పల్లి ఏప్రిల్ 10 (నినాదం) :** పట్టణంలోని 11వ వార్డు వెంకట్రావుపేట అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లుల్ల సెక్టార్ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తాన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్క్రీన్ వినియోగంపై అవగాహన కల్పించారు. పిల్లలను మొబైల్ స్క్రీన్‌కు దూరంగా ఉంచాలని, ముఖ్యంగా ఆహారం పెట్టేటప్పుడు ఫోన్ చూపించడం మానుకోవాలని ఆమె సూచించారు. బదులుగా రామాయణం, మహాభారతం వంటి కథలు చెప్పుతూ పిల్లలకు అన్నం తినిపించాలని తెలిపారు. చిన్న వయసులోనే మంచి అలవాట్లు నేర్పించాల్సిన అవసరం ఉందని, నానమ్మలు, అమ్మమ్మలతో పోషణకు సంబంధించిన కథలు చెప్పించడం ద్వారా పిల్లల అభివృద్ధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ నిర్వాహకురాలు కోల పావని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో భారీ జీతాల కుంభకోణం బట్టబయలు

మరణించిన సిబ్బంది పేర్లతో రూ.1.40 కోట్లు దుర్వినియోగం ఐదుగురు అరెస్ట్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ జీతాల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. గతంలో మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఉద్యోగ వివరాలను దుర్వినియోగం చేస్తూ, నకిలీ బ్యాంకు ఖాతాల ద్వారా సుమారు రూ. 1,40,18,308 ప్రభుత్వ ధనం అక్రమంగా మళ్లించిన ఘటన బయటపడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు హెడ్ కానిస్టేబుల్ నీలం రామ్మోహన్. ఇతనికి రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి. ముని రామయ్యతో పాటు ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో భాగంగా, మరణించిన పోలీస్ సిబ్బంది ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి, ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, 2022 జూన్ నుంచి 2026 మార్చి వరకు ప్రతి నెలా జీతాలు జమ అయ్యేలా చేశారు. ఆ మొత్తాలను ఏటీఎంల ద్వారా ఉపసంహరించు కోవడంతో పాటు, ఇతర ఖాతాలకు మార్పిడి చేసినట్లు తేలింది. అంతేకాకుండా, ఈ ఖాతాల ఆధారంగా రుణాలు తీసుకుని, వాటి వాయిదాలను కూడా అదే అక్రమ నిధులతో చెల్లించినట్లు గుర్తించారు. జీతాల చెల్లింపుల్లో అనుమానాస్పద లావాదేవీలను గమనించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టగా, ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అవినీతి లేదా విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగు తోందని కమిషనర్ తెలిపారు.

# అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు : మంచిర్యాల ఏసీపీ ప్రకాష్



**మంచిర్యాల, ఏప్రిల్ 10(నినాదం):** నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం నస్పూర్ లో సోనియా నగర్, శ్యాం నగర్ ఏరియాలో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి డివిజన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఊరికి వెళ్లేవారు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాల పాలై కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్, సీటు బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నపడకూడదని పేర్కొన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు కారణం అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. లైసెన్స్ లు లేకుండా వాహనలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. వాహనాలు తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 07 ఆటోలకు ఫైన్ విధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ రూరల్ సిఐ రవీందర్ నస్పూర్ , హాజీపూర్ ఎస్సై లు, ప్రశాంత్ , కిరణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యాన్ని ఆదరిద్దాం



**మంచిర్యాల ఏప్రిల్ 10, (నినాదం):** భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ పద్మజ, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో భారీ 'మెగా శానిటేషన్ డ్రైవ్'

పరిశుభ్రతే లక్ష్యంగా ముందడుగు

**రాజేందర్, ఏప్రిల్ 10 (నినాదం):** నార్సింగి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే ధ్యేయంగా శనివారం భారీ 'మెగా శానిటేషన్ డ్రైవ్' . శేరిలింగంపల్లి జోన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. కృష్ణమోహన్ రెడ్డి నేతృత్వంలో నార్సింగి సర్కిల్ వ్యాప్తంగా సుమారు 10 కిలోమీటర్ల మేరఈ డ్రైవ్ నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మణికొండ, నార్సింగి, పుప్పాల్‌గూడ, అల్కాపూర్ కాలనీల్లో ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, నగరాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు,కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ మెగా డ్రైవ్‌లో పెద్ద సంఖ్యలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొని రోడ్ల శుభ్రత, వ్యర్థాల తొలగింపు పనులను పాల్గొంటారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
11 ఏప్రిల్
2026

# అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో
ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది
అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్
సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం..




**ఖమ్మం, 10 ఏప్రిల్ (నినాదం ):** సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చాలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మదుపల్లి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు 'టామ్‌కామ్' సువర్ణావకాశం

## నెలకు రూ. 3 లక్షల వరకు జీతం

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం) :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ జర్మనీలో నర్సింగ్ వృత్తిని చేపట్టాలనుకునే అర్హులైన అభ్యర్థుల కోసం ఒక అద్భుతమైన అవకాశాన్ని ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని ఈ సంస్థ, జర్మనీ ఫెడరల్ ఎంప్లాయ్‌మెంట్ ఏజెన్సీ, జి.ఐ.జెడ్స మన్వయంతో 'ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్' కింద ఈ నియామకాలను చేపడుతోంది. మొత్తం 90 ఖాళీలు అందుబాటులో ఉన్నాయని, ఎంపికైన వారు నెలకు సుమారు 2.2 లక్షల నుండి 3 లక్షల రూపాయల వరకు వేతనం పొందే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తెలంగాణ నివాసితులై ఉండాలి. గుర్తింపు పొందిన కాలేజీల నుండి జి.ఎన్.ఎం లేదా బి.ఎస్.సి నర్సింగ్ పూర్తి చేసి, 22 నుండి 38 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి. జి.ఎన్.ఎం అభ్యర్థులకు కనీసం మూడేళ్ల అనుభవం ఉండటం తప్పనిసరి. ముఖ్యంగా వృద్ధాప్య సంరక్షణ, ఇంటెన్సివ్ కేర్ వంటి విభాగాల్లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. దరఖాస్తు సమయంలో జర్మన్ భాషా పరిజ్ఞానం అవసరం లేదు. ప్రాథమిక ఇంటర్వ్యూలో ఎంపికైన వారు జర్మన్ భాషా శిక్షణ పొందవలసి ఉంటుంది. నిర్ణీత సమయంలో ాూ2, దీ1 స్థాయిల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి శిక్షణ ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా కల్పిస్తారు. ఈ ప్రాజెక్ట్ కింద ఎంపికైన వారికి విమాన ప్రయాణ ఖర్చులతో సహా అన్ని ఖర్చులు భరించబడతాయి. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 30, 2026 చివరి తేదీ. ఎంపికైన అభ్యర్థులకు జూలై 8 నుండి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఆసక్తి గల వారు తమ రెజ్యూమ్ లను germanytriplewin2025@gmail.com కు పంపవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440051581, 9440049645 లేదా 9440052081 నంబర్లను సంప్రదించవచ్చు లేదా అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in ను సందర్శించవచ్చు.

# విద్యాసంస్థల అభివృద్ధిపై జగ్గారెడ్డి, నిర్మల మార్క్ ప్లాన్

25లోగా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశం
సంగారెడ్డి, సదాశివపేట ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక సమీక్ష
సీఎస్ఆర్ నిధుల కోసం పారిశ్రామికవేత్తలతో జగ్గారెడ్డి సంప్రదింపులు



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం):** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా నాయకులు జగ్గారెడ్డి, నిర్మల రంగంలోకి దిగారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత నెలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో జరిగిన చర్చలకు కొనసాగింపుగా, శుక్రవారం డీఆర్వో పాండు సమక్షంలో వారు ఈ కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా తారా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల మరియు బాయ్స్ హైస్కూల్లలో పెరిగే విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదులు, సొంత భవనాలు, ఆధునిక టాయిలెట్లు, మెరుగైన తాగునీటి సౌకర్యాలను కల్పించడంపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ఈ పనులకు సంబంధించి ప్రతి విద్యాసంస్థ వారీగా విడివిడిగా అంచనాలను రూపొందించి, ఈ నెల 25వ తేదీ లోపు సమర్పించాలని అధికారులకు గడువు విధించారు. నిధుల విషయంలో ఎటువంటి లోటు ఉండదని, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడంతో పాటు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ కింద భారీగా నిధులు సేకరించేందుకు జగ్గారెడ్డి చర్యలు చేపట్టారు. సమీక్షా సమావేశం నుండే ఆయన అరబిందో చైర్మన్ నిత్యానంద రెడ్డి, ఎంఎస్ఎన్, యుబి పరిశ్రమల ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి, విద్యాసంస్థల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందుకు ఆయా సంస్థల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో సంగారెడ్డి నియోజకవర్గంలోని విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జగ్గారెడ్డి, నిర్మల ధీమా వ్యక్తం చేశారు.

# విద్యుత్ కార్మికుల మూడో రోజు కొనసాగిన నిరవధిక సమ్మె



**చేగుంట, ఏప్రిల్ 10 (నినాదం):** విద్యుత్ సంస్థల్లో, పనిచేస్తున్న ఆర్టిజన్లు, అన్మ్యాన్డ్ కార్మికులు, పీస్వర్క్ కార్మికులు, సమ్మె సైరన్ మోగించారు.తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ యూని యన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈజేఈ) ఆధ్వర్యంలో గురువారం ట్రాన్స్ కో జెన్కో, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో వేల మంది కార్మికులు బుధవారం నుండి విధులను బహిష్కరించారు. జిల్లా విద్యుత్ ప్రధాన కార్యాలయాలు సహా, డివిజనల్,ఏఈ,సబ్‌స్టేషన్లు, ఇతర ఆఫీసుల ముందు నిరవధిక నిరసన దీక్షలకు కూర్చొ న్నారు.ఈ సందర్భంగా కార్మికులు, మాట్లాడుతూవిద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగులను, కన్వర్షన్ చేయాలని, విద్యుత్ పంపిణీ సంస్థల్లో, పనిచేస్తున్న అన్మ్యాన్డ్ వర్కర్లను, ఆర్టిజన్లుగా, గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో 2016 డిసెంబర్ 4వ తేదీకంటే ముందు అన్ని అర్హతలు ఉండి, ఇప్పటికీ ఔట్ గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, 2026 పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికు లుగా, కొనసాగుతున్న వాళ్లను ఆర్టిజన్లుగా గుర్తించాలని, తమ డిమాండ్ల సాధన కోసం, ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళనలు, చేపట్టినా..ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో, చివరికి సమ్మెనోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని, వారు,పేర్కొన్నారు. అయినా సర్కార్ స్పందించక, పోవడంతోనే సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తూప్రాన్ డివిజన్ చైర్మన్ రాజి రెడ్డి, కన్వీనర్ హరికాంత్ గౌడ్ ,డివిజన్ నాయకులు గుడాల.రవీంద్ర ప్రసాద్, వెంకటేష్, రాజుకుమార్, సూరి, మల్లేశం, యాదగిరి, నరేష్, తదితరులు, పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు

రంగారావు పై NIA ఆక్రమంగా
ఇచ్చిన నోటీసును ఉప వహించుకోవాలి



**ఖమ్మం,10 ఏప్రిల్(నినాదం) :** ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసమే జీవిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి జాతీయ సహ కార్యదర్శిగా పనిచేస్తున్న తెలంగాణ ముద్దుబిడ్డ కామ్రేడ్ పోటు. రంగారావు పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఉపా కేసుతో పాటు పలు సెక్షన్ల కింద నమోదు చేసి ఈనెల 22వ తేదీన దర్యాప్తుకు రావాలని నోటీసులో పంపడానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథ పాలెం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది కేంద్ర దర్యాప్తు సంస్థ పెట్టిన తప్పుడు కేసును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సంస్థ ప్రజాస్వామ్యవాదులను ప్రజల తరఫున నిలబడి మాట్లాడే వాళ్ళని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకత్వాలను ఉపా చట్టాల కింద అక్రమ కేసులతో అనేక సంవత్సరాలుగా వేధించడం ప్రారంభించింది నియంతల పోకడలతో మాట్లాడే స్వేచ్ఛని భరించడం నిరంతరం గా బిజెపి పార్టీ కొనసాగిస్తుంది అందులోను భాగంగానే పోటు. రంగారావు పై అక్రమ కేసు పెట్టారు రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామ్యవాదులు పౌర సమాజం ప్రజలు తీవ్రంగా ఈ తప్పుడు కేసును పెట్టడానికి ఖండించాలని.కోరుతున్నాం పోటు రంగారావు పై పెట్టిన అక్రమ ఉప కేసు నోటీసును ఉపసంహరించుకోవాలని రఘునాథ్ పాలెం.మండలం రాంక్య తండాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులను ప్రజల పక్ష నిలబడే నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకత్వం గొంతు నక్కడం అంటే దేశంలో ప్రజాస్వామ్యం ఉందని అనుకోవాలా లేదని భావించాలా అని ఆయన అన్నారు ఎన్ఐఏ సమస్తను కూడా తన చేతుల్లో ఉంచుకుని నేను చెప్పింది చేయాలని నియంతల వివరిస్తామన్నారు. ఓతక్షణమే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై పెట్టిన అక్రమ కేసును నోటీసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ధరావత లక్ష్మణ్ కె లోతు .పాపారావు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జాడోత్ ప్రేమ్ సింగ్, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు ఇస్లావత్ రమేష్. కే భజన్ అజ్మీర ఉపేందర్ గూగులోతు.చంటి గూగులోతు.శ్రీను. జాటో బస్య కేలో తు దేవా కెలోతు బాలాజీ కె .భాస్కర్ టి బాబురావు బి సోమల బి గాంధీ కే విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర
నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి ఏప్రిల్ 10 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం పెద్దూర్ తండా గ్రామపంచాయతీలో మూడవత్ శంకర్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. దేవుని పడకల్ (పెద్దూర్ )మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ (పెద్దూర్ )మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ మాజీ సర్పంచ్ మూడవత్ సక్రి కిషన్ వార్డు సభ్యులు మూడవత్ శోభ శ్రీను మూడవత్ శ్రీను మూడవత్ రుకి బాషా మూడవత్ గోగ్లీ కిష్ట మూడవత్ సక్రి కిషన్ గ్రామ పెద్దలు మాజీ వార్డ్ మెంబెర్ పుల్యా నాయక్ రవి బిచ్చ నాయక్ మరియు చిరంజీవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ



**చేవెళ్ల ఏప్రిల్ 10(నినాదం):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం లోని దివ్యాంగులకు సహాయ పరికరాలను అందజేత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. అనంతరం అర్హులైన దివ్యాంగులకు సహాయ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల జీవితాల్లో స్వయం సమృద్ధి తీసుకు రావడానికి ఇలాంటి సహాయ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ఐఓసీఎల్ డీజీఎం కైలాష్ కాంత్, అధికారులు ఆర్డిఓ ఎమ్మార్వో, ఐసిడిఎస్, డిడిఆర్సి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మరవలేని అనుభూతి.. గోలి సోడా



5 పైసల నుంచి జ్ఞాపకాల దాకా ప్రయాణం
గ్రామీణ జీవనంలో ఓ చల్లని గుర్తు
ఆధునిక పానీయాల మధ్య కనుమరుగవుతున్న సంప్రదాయం

దశాబ్దాల పాటు ప్రజల దాహార్తిని తీర్చిన గోలి సోడా ఒకప్పుడు ప్రతి గ్రామంలో కనిపించిన సాధారణ పానీయం. దాదాపు 60-70 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పానీయం, తక్కువ ధరలో అందుబాటులో ఉండి ప్రజల దైనందిన జీవితంలో భాగమైంది. ఒకప్పుడు కేవలం 5 పైసలకే లభించిన గోలి సోడా, అప్పటి తరం కోసం మధురమైన అనుభూతిగా నిలిచింది.

**కోదాడ,ఏప్రిల్ 10(నినాదం):** మండే ఎండల్లో అలసిపోయిన పాదచారులు, కూలీలు, రైతులు సోడా దుకాణాల వద్ద ఆగి చల్లని గోలి సోడాతో దాహం తీర్చుకునేవారు. ప్రధాన వీధుల్లో తోపుడు బండ్లపై గోలి సోడా విక్రయం సాధారణంగా కనిపించేది. సీసాలను గడ్డి, గోనె సంచులతో కప్పి, నీటితో తడుపుతూ చల్లగా ఉంచడం అప్పటి ప్రత్యేకత. ఇంటివద్దకే చేరే సోడా బండ్లు ప్రజలకు మరింత సౌకర్యాన్ని కల్పించాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ గోలి సోడా తాగడం ఒక ప్రత్యేక అనుభూతిగా ఉండేది. సీసాలో ఉన్న గోలి కారణంగా తాగే విధానం కూడా ప్రత్యేకంగా ఉండేది.శుభ్రమైన నీరు, ప్రత్యేక గ్యాస్‌తో




తయారయ్యే ఈ పానీయం చిన్న స్థాయి పరిశ్రమలకు ఊపిరి పోసింది. అనేక కుటుంబాలకు ఉపాధి కల్పించిన గోలి సోడా తయారీ యూనిట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యాయి.అయితే కాలక్రమేణా ఆధునిక శీతల పానీయాల ప్రభావంతో గోలి సోడా వినియోగం తగ్గింది. ప్రస్తుతం కొద్ది ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తున్న ఈ సంప్రదాయ పానీయం, నేటి తరానికి కొత్తగా అనిపిస్తుండగా, పాత తరానికి మాత్రం మధుర జ్ఞాపకంగా మిగిలిపోయింది.

